వైభవంగా ముక్కోటి ఏకాదశి పూజలు

● కిక్కిరిసిన వైష్ణవ ఆలయాలు ● ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు

ఆంజనేయనగర్ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ శిరీషాబాబురావు దంపతులు

వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి,కార్పొరేటర్ కాసాని సుధాకర్

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 23 : కూకట్‌పల్లి పరిసర ప్రాంతంలో వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. ప్రతియేటా ధనుర్మాసం శుక్లపక్ష పౌర్ణమికి ముందు వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా పరిగణిస్తారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైష్ణవ దేవాలయాల్లో ఉత్తర ద్వారం వైపు వైకుంఠ ద్వారాన్ని తెరుస్తారు. పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

ఆంజనేయనగర్ డివిజన్‌లో..

బాలాజీనగర్ డివిజన్ ఆంజనేయనగర్ డివిజన్‌లో ప్రసన్నవేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా కార్పొరేటర్ పగుడాల శిరీష, మాజీ కార్పొరేటర్ బాబూరావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పాండు గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, భాస్కర్‌రావు, అంబటి శ్రీను, ఆనంద్, గోపాల్, రాము ఉన్నారు.ప్ప

ఆలయాల్లో ప్రత్యేక పూజలు..

దుండిగల్,డిసెంబర్23: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో శనివారం వైకుంఠ(ముక్కోటి) ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి హిల్‌కౌంటీలోని వేంకటేశ్వర స్వామి ఆలయం,నిజాంపేట్‌లోని సీతారామచంద్రస్వామి ఆలయాల్లో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి,కౌన్సిలర్ కాసాని సుధాకర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

స్వామి వారిని దర్శించుకున్న కార్పొరేటర్..

మూసాపేట, వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ కుటుంబ సమేతంగా డివిజన్ పరిధిలోని భరత్ నగర్ హరిహర క్షేత్రంలో కొలువుదీరిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

వైకుంఠ ఏకాదశి పూజల్లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి దంపతులు

హరిహర క్షేత్రంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్

తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ దంపతులు

స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు శుభాకాంక్షలు

రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్‌గౌడ్ నేతృత్వంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. యువ నేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు కేపీ విశాల్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు రాచనోల లక్ష్మి, పార్టీ శ్రేణులు బిజిలి కృష్ణ, మహ్మద్ పాషా, రషీద్, నక్క ప్రకాశ్, మాద రమేశ్, ఓంప్రకాశ్, ఉల్పి వెంకటేశ్, జిట్టా రామేశ్వర్‌రెడ్డి, ఊరడి మల్లికార్జున్, జిట్టా బలవంతరెడ్డి పాల్గొన్నారు. -కుత్బుల్లాపూర్,డిసెంబర్23:

ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలి

కుత్బుల్లాపూర్,డిసెంబర్23: సకాలంలో ఆస్తిపన్నులను చెల్లించి. .మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాని కొంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ శ్రీహరి కోరారు. శనివారం ఆస్తిపన్ను వసూళ్లపై కిందిస్థాయి ఉద్యోగులు, సిబ్బందితో చర్చించారు. కొంపల్లి మున్సిపాలిటీకి ప్రస్తుతం రూ.11 కోట్ల మేరా ఆస్తిపన్నును వసూలు చేయాలని అంచనా ఉండడంతో దీనిలో ఇప్పటికే రూ.6 కోట్ల మేరా పన్ను వసూలైందని, మిగతా రూ.5 కోట్ల పెండింగ్ బిల్లులను వినియోగదారులు సకాలంలో చెల్లించేలా మున్సిపాలిటీ ఉద్యోగులు సహకరించాలని సూచించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విద్యార్థులతో నిర్వాహకులు వసంతలక్ష్మి,అతిథులు

దుండిగల్,డిసెంబర్23: నిత్యం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరడంతో పాటు మానసిక,శారీరక దృఢత్వం లభిస్తుందని వసంతలక్ష్మి యోగా అకాడమీ వ్యవస్థాపక,నిర్వాహకురాలు సీహెచ్‌వసంత లక్ష్మి అన్నారు. గతనెల 23న వసంతలక్ష్మి యోగా అకాడమీకి చెందిన 35 మంది విద్యార్థులు కేవలం 28 నిమిషాల వ్యవధిలోనే 108 సూర్యనమస్కారాలు చేసి రికార్డు సృష్టించారు. దీనిని ఇండియాబుక్ ఆఫ్ రికార్డ్స్,నోబుల్ వరల్డ్ రికార్డు ప్రతినిధులు రికార్డు చేసి సూర్యనమస్కారాలు చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.ఈ క్రమంలో శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి,ప్రగతినగర్(బాచుపల్లి)లోని వీఎన్‌ఆర్,విజ్ఞానజ్యోతి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో 'సక్సస్‌మీట్'ను నిర్వహించారు. సీఐడీ డీఎస్పీ సురేశ్‌రాజగోపాల్,నవీన్‌కుమార్,రాంచంద్రగురూజీ,వివేకానందకేంద్ర వలంటీర్ ఆనంద్,కళాశాల ప్రిన్సిపాల్ సీడీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

మియాపూర్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ శంషీగూడ పరిధిలో అక్రమ నిర్మాణాలను అధికారులు శనివారం కూల్చేశారు. డీసీ ఆదేశాల మేరకు పలు నిర్మాణాలను కూల్చి వేసారు. అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమస్యలను పరిష్కరించండి

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు,సంక్షేమసంఘాల ప్రతినిధులు,ప్రజలు శనివారం శంభీపూర్‌లోని ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా తమ,తమ బస్తీలు,కాలనీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. -దుండిగల్,డిసెంబర్23:

కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు

దుండిగల్,డిసెంబర్23: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి,సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్)ల సమక్షంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌కు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో నూతనంగా చేరిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి సాధరంగా ఆహ్వానించారు హన్మంత్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం యువనాయకులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

26న ఇన్‌కాయిస్‌లో ఓపెన్ హౌజ్

దుండిగల్,డిసెంబర్23: నగరశివారు,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,ప్రగతినగర్ సమీపంలోని భారతజాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం(ఇన్‌కాయిస్)లో 26 న'ఓపెన్ హౌజ్'ను నిర్వహిస్తున్నట్లు ఇన్‌కాయిస్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

అల్లాపూర్,డిసెంబర్23:శ్రీవివేకానందనగర్ వార్డు కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సబీహాబేగం హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ కు చెందిన పాస్టర్లకు కార్పొరేటర్ క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం మతసామరస్యాన్ని చాటుతాయని పేర్కొన్నారు.

కానుకలు అందజేస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

మియాపూర్ ,డిసెంబరు 23 :ఆల్విన్ కాలనీ డివిజన్‌లో పలు చర్చిల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో క్రిస్టియన్లకు , పాస్టర్లకు నూతన వస్త్రాలను అందజేశారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

కుత్బుల్లాపూర్,డిసెంబర్23: విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, ఎవరికైనా ఇబ్బందులు గురైతే తమ దృష్టికి తీసుకురావాలని మహిళా సాధికారిత కేంద్రం ప్రతినిధి వాసవి అన్నారు. శనివారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంక్షేమ అధికారి క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు మహిళా సాధికారిత కేంద్రం కుత్బుల్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో భేటీ బచావో..భేటీ పడావోపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా సాధికారిత బృందం సభ్యులు సవిత, శ్రావణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహిళా సాధికారిత బృందం ప్రతినిధులు

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

అల్లాపూర్,డిసెంబర్2: తల్లిదండ్రులు పిల్లలకు చిన్నవయసు నుంచే సేవా దృక్పథాన్ని అలవర్చాలని లయన్స్ క్లబ్ బంజారా హిల్స్ అధ్యక్షుడు కెల్లా వెంకట్‌రావు అన్నారు.లయన్ వెంకట్ రావు,శ్రీలత దంపతుల కుమారుడు హెమ్ మని సాయినాయుడు పుట్టిన రోజు సందర్భంగా తాను దాచుకున్న రూ.15వేల నగదును శ్రీరాజరాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు విరాళంగా అందజేశాడు.

ఆకట్టుకున్న సంప్రదాయ దినోత్సవం

దుండిగల్,డిసెంబర్2: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్‌లోని మర్రిలక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాల(ఎంఎల్ఆర్ఐటీఎం)లో శనివారం ట్రెడిషనల్ డే (సంప్రదాయ దినోత్సవం) ను నిర్వహించారు.'సరంగ్-23' పేరుతో నిర్వహించిన ఈ వేడుకల్లో ఎంఎల్ఆర్ఐటీఎం కళాశాలతో పాటు ఎంఎల్ఆర్ ఫార్మసీ కళాశాలల విద్యార్థులు,అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అనుశ్రేయా రెడ్డి, కళాశాల డైరెక్టర్,ప్రిన్సిపల్ డా.కే.వెంకటేశ్వర్‌రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.అర్జబ్‌మాలిక్ పాల్గొన్నారు.